ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14.03.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. భూటాన్ ప్రధానమంత్రి దాషో షెరింగ్ టోబ్‌గే నేటి నుంచి ఐదు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు.
2. ప్రధానమంత్రి స్వనిధి లబ్ధిదారులను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రసంగిస్తారు.
3. జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ Paytm ఫాస్‌ట్యాగ్ వినియోగదారులు మార్చి 15వ తేదీ లోపు మరో బ్యాంక్ ఫాస్‌ట్యాగ్‌కి మారాలని సూచించింది.
4. భారతదేశంలో ఎలక్ట్రానిక్ వాహనాల వాడకాన్ని వేగవంతం చేసేందుకు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిన్న ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024ను ప్రకటించింది.

**BHUTAM PM - INDIA**

భూటాన్ ప్రధాని దాషో షెరింగ్ టోబ్‌గే నేటి నుంచి ఐదు రోజుల పాటు భారత్‌లో పర్యటించనున్నారు. ఈ ఏడాది జనవరిలో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తొలి విదేశీ పర్యటన ఇదే. ఈ పర్యటనలో ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ సందర్భంగా భూటాన్ ప్రధానమంత్రి ముంబైలో కూడా పర్యటిస్తారు. భూటాన్ విదేశాంగ వ్యవహారాలు , విదేశీ వాణిజ్య మంత్రి , ఇంధనం, సహజ వనరుల మంత్రి , పరిశ్రమలు, వాణిజ్యం, ఉపాధి మంత్రి, భూటాన్ ప్రభుత్వానికి చెందిన సీనియర్ అధికారులు భూటాన్ ప్రధానమంత్రి తో పాటు ఉంటారు. భారత్ , భూటాన్ దేశాలు అన్ని స్థాయిలలో

విశ్వసనీత, సుహృద్ భావం, పరస్పర అవగాహన ఆధారంగా స్నేహపూర్వక సహకారం లాంటి ఆదర్శవంతమైన సంబంధాలను కొనసాగిస్తున్నాయని భారత విదేశీ మంత్రిత్వ శాఖ తెలిపింది. భూటాన్ ప్రధాన మంత్రి పర్యటన ఇరుదేశాల మధ్యగల ప్రత్యేక భాగస్వామ్యంలో పురోగతిని సమీక్షించడానికి ఇరుదేశాల మధ్య శాశ్వతమైన స్నేహపూర్వక సహకార సంబంధాలను విస్తరించడానికి గల మార్గాలను అన్వేషించడానికి అవకాశం కల్పిస్తుంది.

**NSD**

## PM – DELHI

ప్రధానమంత్రి స్వనిధి లబ్ధిదారులను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీకి చెందిన 5 వేల మంది వ్యాపారులతో సహా లక్ష మంది వీధి వ్యాపారులకు , ఈ పథకం కింద రుణాలు పంపిణీ చేయనున్నారు. ఢిల్లీ మెట్రో నాల్గవ దశలో రెండు అదనపు కారిడార్లకు కూడా శంకుస్థాపన చేస్తారు. ఇవి లజ్‌పత్ నగర్ నుండి సాకేత్-జి బ్లాక్ కారిడార్ , ఇందర్‌లోక్ నుండి ఇంద్రప్రస్థ కారిడార్ వరకు కలిపి 20 కిలో మీటర్లకు పైగా పొడవుతో ఉంటాయి. ఈ కారిడార్లు కనెక్టివిటీని మెరుగుపరుస్తాయని, ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని భావిస్తున్నారు.

NSD

**NHAI - FASTAG USERS**

జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ Paytm ఫాస్‌ట్యాగ్ వినియోగదారులు మార్చి 15వ తేదీలోపు మరో బ్యాంక్ ఫాస్‌ట్ ట్యాగ్‌కి మారాలని సూచించింది. జాతీయ రహదారులపై ప్రయాణించేటప్పుడు జరిమానాలు లేదా రెట్టింపు రుసుము చెల్లించాల్సిన సమస్యలు తలెత్తకుండా ఇది సహాయపడుతుందని రోడ్డు రవాణా , రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. Paytm పేమెంట్స్ బ్యాంక్‌పై విధించిన ఆంక్షలు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా , Paytm FASTags వినియోగదారులు ఈనెల 15 తర్వాత ఫాస్ట్ ట్యాగ్ బ్యాలెన్స్ రీఛార్జ్ చేయలేరు. అయినప్పటికీ , వారు తమ ప్రస్తుత బ్యాలెన్స్ ని గడువు తేదీ తర్వాత కూడా టోల్‌లు చెల్లించడానికి ఉపయోగించవచ్చు. దేశ వ్యాప్తంగా

జాతీయ రహదారులపై అవాంతరాలు లేని ప్రయాణ అనుభూతిని పొందేందుకు ఈ జాగ్రత్తలు తీసుకోవాలని పేటీఎం ఫాస్టాగ్ వినియోగదారులందరినీ NHAI కోరింది.

**NSD**

**TELANGANA-NIELIT**

కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలంగాణ తొలి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఈఎల్‌ఐటీ)కి సంబంధించిన శిలా ఫలకాన్ని నిన్న సికింద్రాబాద్‌లో ఆవిష్కరించారు. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రం ద్వారా కనీసం 5,000 మందికి నైపుణ్య శిక్షణ అందించడం ద్వారా స్థానిక రంగ సంస్థలు ఎదుర్కొంటున్న మానవ వనరుల కొరతను పరిష్కరించడం ఈ సంస్థ లక్ష్యం. ఈ సౌకర్య కేంద్రం సికింద్రాబాద్ ఎస్పీ రోడ్డులో 11,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పని చేస్తుంది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎలక్ట్రానిక్స్ , ఐటీ రంగాలపై భారత్ గట్టి పట్టు సాధిస్తుందన్నారు. హైదరాబాద్‌లోని NIELT కేంద్రం యువత నైపుణ్యాలను అంతర్జాతీయ ప్రమాణాలతో శిక్షణ పొందేందుకు దోహదపడుతుందన్నారు. సికింద్రాబాద్ , తిరుపతిలలో ఈ కేంద్రాలు మంజూరైన నెల రోజుల్లోనే కేంద్రాన్ని ఏర్పాటు చేయడం యువతకు మెరుగైన అవకాశాల కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి అద్దం పడుతుందన్నారు.

**NSD**

**HEALTH- NEET MDS**

నేషనల్ ఎంట్రన్స్ కమ్ ఎలిజిబిలిటీ టెస్ట్ - మాస్టర్ ఆఫ్ డెంటల్ సర్జరీ , నీట్ ఎండీఎస్ పరీక్షా కేంద్రాలు ఈశాన్య రాష్ట్రాల్లో లేవని ప్రచార మాధ్యమాల్లో వచ్చిన వార్తలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ అసత్యమైనవిగా పేర్కొంది. ఈశాన్య రాష్ట్రాల్లో షిల్లాంగ్ , నహర్లాగన్, కోహిమా, ఐజ్వాల్, గౌహతి, కోల్‌కతాలో పరీక్షా కేంద్రాలు ఉన్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. అంతేకాకుండా, ఈ నెల 11న ముగిసిన NEET-MDS 2024 కోసం ఏర్పాటుచేసిన రెండవ దరఖాస్తు గవాక్షంలో 560 మంది అభ్యర్థులు మాత్రమే నమోదు చేసుకున్నారని పేర్కొంది.

**NSD**

## EV - ELECTRIC MOBILITY SCHEME

భారతదేశంలో ఎలక్ట్రానిక్ వాహనాల వాడకాన్ని వేగవంతం చేసేందుకు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ నిన్న ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రమోషన్ స్కీమ్ 2024ను ప్రకటించింది. ఈ పథకం కింద నాలుగు నెలల పాటు మొత్తం 500 కోట్ల రూపాయలను ఖర్చు చేయనున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది .ఇది వచ్చే నెల 1 నుంచి జూలై వరకు కొనసాగుతుంది. రిజిస్టర్డ్ ఇ-రిక్షాలు, ఇ-కార్ట్‌లు, ఎల్5 ఆటోమొబైల్స్‌తో సహా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు ) ఇ-2డబ్ల్యు, (ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు ) ఇ-3డబ్ల్యు (మాత్రమే ఈ పథకం కింద అర్హత పొందుతాయని పేర్కొంది. అధునాతన టెక్నాలజీల వృద్ధిని ప్రోత్సహించడానికి, అధునాతన బ్యాటరీలతో అమర్చబడిన EVలు మాత్రమే ప్రోత్సాహకాలకు లోబడి ఉంటాయని పేర్కొంది. ఈ పథకం 3 లక్షల 72 వేల EVలకు సహాయపడుతుందని మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. అ లాగే ఎలక్ట్రిక్ వాహనాల వాడకంలో వేగం పెరుగుతుందని, దేశంలో EV తయారీ పర్యావరణ వ్యవస్థ కు మేలు కలిగిస్తుందని మంత్రిత్వ శాఖ భావిస్తోంది.

NSD

**HARYANA-BJP LIST**

హర్యానాలోని ఆరు లోక్‌సభ స్థానాలకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ విడుదల చేసిన ఈ జాబితా ప్రకారం భివానీ-మహేంద్రగఢ్ నుంచి ధరంబీర్ సింగ్ , గురుగ్రామ్ నుంచి రావ్ ఇంద్రజిత్ సింగ్ , ఫరీదాబాద్ నుంచి క్రిషన్ పాల్ గుర్జార్ బరిలోకి దిగనున్నారు. నిన్ననే కర్నాల్ అసెంబ్లీ స్థానానికి రాజీనామా చేసిన హర్యానా మాజీ ముఖ్యమంత్రి మనోహర్ లాల్ కర్నాల్ స్థానం నుంచి లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల బిజెపిలో చేరిన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ తన్వర్ సిర్సా నుండి , అంబాలా స్థానం నుండి దివంగత రతన్ లాల్ కటారియా భార్య బాంటో కటారియాలను అభ్యర్థులుగా

ప్రకటించారు. కాగా దివంగత రతన్ లాల్ కటారియా అంబాలా నుంచి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు.

**NSD**

## PM-EKTA KA PRATEEK

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక ప్రైవేట్ టెలివిజన్ ఛానెల్ లో ప్రసారం కానున్న STATUE OF UNITY ఏక్త కా ప్రతీక్ పేరుతో రూపొందించిన డాక్యుమెంటరీ ఎపిసోడ్ ను ఈరోజు సామాజిక మాధ్యమంలో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఈ డాక్యుమెంటరీని మోదీ వీక్షిస్తూ ఈ రూపకం ప్రతి ఒక్కరికి కనువిప్పు కలిగించే అనుభవాన్ని వీలైనంత తొందరగా కెవాడియాను సందర్శించాలనే అనుభూతిని కలిగిస్తుందని పేర్కొన్నారు. విస్తుగొలిపే దృశ్యాలు, ఆసక్తి కలిగించే సత్యాలు, ఇంతకు ముందు ఎన్నడూ వినని కథలతో ఈ రూపకాన్ని ఆనంద్ ఎల్ రాయ్ రూపొందించారు. ఈ రూపకంలో ప్రపంచంలోనే అతి ఎత్తైన విగ్రహాన్ని నెలకొల్పడానికి తీసుకున్న మహా ప్రయత్నాన్ని ప్రారంభం నుండి అద్భుతమైన స్ఫూర్తి కలిగించే ముగింపు దశ వరకు చూపించారు.

NSD

**IMD-WEATHER**

భారత వాతావరణ శాఖ ( IMD) ఈ నెల 16 వరకు ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్ , సిక్కింలలో తేలికపాటి వర్షాలు , మంచు కురిసే అవకాశం ఉందని పశ్చిమబెంగాల్లోని గంగా తీర ప్రాంతంలో , ఒడిశాలో మార్చి 19 వరకు తేలికపాటి వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈనెల 16 నుంచి 19 వరకు జార్ఖండ్ , విదర్భ, ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్‌లలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే 5 రోజుల్లో కేరళ , మహే, రాయలసీమ, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లో ఈ వేడి తేమతో కూడిన వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**DELHI- FIRE**

ఢిల్లీలోని షహదారా ప్రాంతంలోని ఓ ఇంట్లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఈరోజు నలుగురు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం మంటలు వ్యాపించాయి. మంటలను అదుపు చేసేందుకు తొమ్మిది అగ్నిమాపక యంత్రాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. పద్దెనిమిది మందిని రక్షించి ఆసుపత్రికి తరలించినట్లు అగ్నిమాపక శాఖ తెలిపింది. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేశారు.

**NSD**

**SHUKLA FSP-I 14.03.2024**

**BHUTAM PM - INDIA**

Prime Minister of Bhutan Dasho Tshering Tobgay will be on a five day visit to India from today. This is his first overseas visit after assuming office in January this year. External Affairs Ministry said, during the visit, Prime Minister of Bhutan will call on the President Droupadi Murmu and hold bilateral talks with the Prime Minister Narendra Modi. Prime Minister Tshering Tobgay will also visit Mumbai. The Minister of Foreign Affairs and External Trade, Minister of Energy and Natural Resources, Minister for Industry, Commerce and Employment and senior officials from the Government of Bhutan will accompany the Prime Minister Dasho Tshering Tobgay.

The Ministry said, India and Bhutan enjoy exemplary ties of friendship and cooperation, based on trust, goodwill and mutual understanding at all levels. The visit of the Prime Minister of Bhutan will provide an opportunity to the two sides to review the progress in our unique partnership and to discuss ways and means to expand the enduring ties of friendship and cooperation between India and Bhutan.

CB/DIPENDRA/0712

**PM - DELHI**

Prime Minister Narendra Modi will address PM SVANidhi Beneficiaries at Jawaharlal Nehru Stadium in Delhi today. During the programme, Prime Minister Modi will distribute loans under the scheme to 1 lakh street vendors, including five thousand vendors from Delhi. Mr Modi will also lay the foundation stone of two additional corridors of Delhi Metro’s Phase 4.

**SHUKLA FSP-I 14.03.2024**

**NHAI - FASTAG USERS**

The National Highways Authority of India (NHAI) has issued an advisory for Paytm FASTag users to switch to another bank FASTag before the 15th of March. The Road, Transport and Highways Ministry said, this will help avoid penalties or any double fee charge while commuting on National Highways. In line with the guidelines issued by the Reserve Bank of India regarding restrictions on Paytm Payments Bank, the Paytm FASTags users will not be able to recharge or top-up the balance post the 15th of this month. They can, however, use their existing balance to pay tolls beyond the stipulated date. The NHAI has urged all Paytm FASTag users to take proactive measures to ensure a seamless travel experience on the National Highways across the country.

CB/DIPENDRA/0730

**SHUKLA/SK FSP-I**
**14.03.2024**

**TELANGANA-NIELIT**

Union Tourism Minister G. Kishan Reddy has unveiled the plaque for Telangana's first National Institute of Electronics and Information Technology (NIELIT), in Secunderabad yesterday. The institute aims at addressing the shortage of human resources that the local sector companies are facing by providing skill training of at least 5,000 people through the centre during the next three years. The Centre will be operating from a 11,000 sq.ft. facility on the SP Road Secunderabad. Speaking on the occasion, the Union Minister said India will increase its hold on Electronics and IT sectors in the days to come. He said the NIELIT centre in Hyderabad will help improve skills, training at international standards among youth. He further said setting up the centre within a month of sanctioning of these centres at Secunderabad and Tirupati reflects how the Central government is making efforts for better opportunities for the youth.

**<><>M. S. Lakshmi/Hyderabad/Mail/0717**

**SHUKLA FSP-1 14/03/2024**

**PM-EKTA KA PRATEEK**

Prime Minister Narendra Modi today shared a documentary episode titled 'Statue of Unity: Ekta Ka Prateek' by a private television channel. In a social media post, Mr. Modi said that watching this episode on the majestic 'Statue of Unity' will be an eye opening experience and it will make everyone want to visit Kevadia at the very earliest. Featuring stunning visuals, interesting facts, and stories never told before, this documentary directed by Aanand L Rai covers the herculean effort, from the initial vision to the awe-inspiring completion, of building the World's Tallest Statue.

><>ARPITA/1121

**SHUKLA FSP-1 14/03/2024**
**DELHI- FIRE**

Four people have died and several others were injured in a massive fire incident in a house in the Shahdara area in Delhi today. According to Fire officials, the fire broke out in the morning and it spread across the parking area of the house. Nine fire tenders were rushed to the spot to douse the flames. The cause of the fire is yet to be ascertained. The Fire department added that eighteen people have been rescued and they were sent to the hospital. Police have registered a case in this matter.

**<><>AMBUJ/1028**

**SHUKLA FSP-1 14/03/2024**
**HEALTH- NEET MDS**

The Union Health Ministry has termed the media reports claiming that there are no National Entrance cum Eligibility Test - Master of Dental Surgery, NEET MDS examination centres in the Northeastern States as false. The Ministry stated that there are examination centres in Northeastern States which are allotted in Shillong, Naharlagun, Kohima, Aizawl, Guwahati and Kolkata. It said, moreover, in the second application

window for NEET-MDS 2024 which closed on the 11th of this month, only 560 candidates have registered.

CB/Anand/0722

**SHUKLA FSP-I 14.03.2024**

**EV - ELECTRIC MOBILITY SCHEME**

The Heavy Industries Ministry has announced the Electric Mobility Promotion Scheme 2024 to accelerate the adoption of Electronic Vehicles (EVs) in India. The Ministry said that a total outlay of 500 crore rupees will be implemented for four months under the scheme. It will run from 1st of the next month until July. It added that only electric two-wheelers (e-2W) and electric three-wheelers (e-3W) will be eligible under the scheme, including registered e-rickshaws, e-carts and L5 automobiles. Furthermore, only EVs fitted with advanced batteries will be subject to incentives to encourage the growth of advanced technologies. The Ministry has estimated that the scheme will help over 3 lakh 72 thousand EVs. The Ministry hopes it will promote faster adoption of electric vehicles and provide further impetus to the green mobility and development of the EV manufacturing eco-system in the country.

**CB/ADARSH/0635**

**SHUKLA/SK FSP-I 14.03.2024**

**HARYANA-BJP LIST**

Bhartiya Janta Party has announced candidates for six Loksabha seats of Haryana. As per the list released by the National General Secretary of the party Arun Singh, Dharambir Singh will be the candidate from Bhiwani-Mahendragarh, Rao Inderjit Singh from Gurugram and Krishan Pal Gurjar from Faridabad. They all are sitting MPs from same constituencies.

Former Haryana Chief Minister Manohar Lal who had resigned from Karnal Assembly seat yesterday, has been fielded as Loksabha candidate from Karnal seat. Ashok Tanwar, former State President of Congress who recently joined BJP after resigning from Aam Aadmi Party will be candidate from Sirsa and Banto Kataria wife of late Ratan Lal Kataria has been announced candidate from Ambala seat. Late Ratan Lal Kataria was MP from Ambala.

**<><>Ashwani Kumar Sharma/Chandigarh/Mail/0746**

**SHUKLA FSP-1 14/03/2024**

**IMD-WEATHER**

Indian Meteorological Department (IMD) has predicted isolated light rainfall and snowfall likely over Sub-Himalayan West Bengal and Sikkim till 16th of this month and Isolated light rainfall over Gangetic West Bengal and Odisha till 19th March. The weather department has also predicted rainfall over Jharkhand, Vidarbha, Chhattisgarh, and East Madhya Pradesh during 16th to 19th of this month. On Hot and humid weather, the MET department has said that these conditions are likely to prevail over Kerala, Mahe, Rayalaseema, Tamil Nadu, Puducherry, and Karaikal during the next 5 days. Meanwhile, light drizzle occurred in some parts of the National Capital yesterday towards evening. According to the Regional Meteorological Centre, Delhi today the sky will be partly cloudy and by afternoon the sky will be mainly clear. Today’s maximum temperature is likely to be around 30 degree Celsius while the minimum temperature is likely to be 15 degree Celsius.

**<><>AMBUJ/0715**